MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

# మన అంకుశం

సంచలన | సాయంకాలం | దినపత్రిక

ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి    సంపుటి : 6    సంచిక : 173    మంగళవారం 27 అక్టోబర్ 2026    పేజీలు : 4    వెల : 3/-




## కార్యకర్తలపై పడే ప్రతి దెబ్బా నామీద వేసినట్టే

**ప్రజాస్వామ్య పరిరక్షణకు పులివెందుల నుంచే ఉద్యమం**

**పార్టీ నేతల సమావేశంలో మాజీ సీఎం, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్**

**(అంకుశం, అమరావతి, అక్టోబర్ 27):**



ఎన్నికల్లో పోటీ చేసే హక్కును హరించే చర్యలకు వ్యతిరేకంగా పోరాటం చేసేందుకు, ప్రజాస్వామ్యాన్ని, ప్రజల హక్కులను కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ ధైర్యంగా ముందుకు రావాలని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపునిచ్చారు. మున్సిపల్, జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల దృష్ట్యా మంగళవారం ఆయన వైఎస్సార్ కడప జిల్లా పులివెందులలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, మున్సిపల్, జెడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థులతో ఆయన సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా జగన్ మోహన్‌రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల్లో పోటీ చేసే హక్కును హరించే చర్యలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని అందుకు అవసరమైతే తిరగబడండి.. అన్నగా మీకు తోడుగా ఉంటా అని పార్టీ నేతలు, కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. పులివెందల నుంచి మొదలయ్యే ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమం రాష్ట్రవ్యాప్తంగా విస్తరించాలని పిలుపునిచ్చారు. చంద్రబాబు పాలనలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని వైయస్ జగన్ మండిపడ్డారు. గతంలో పోలింగ్ బూత్‌ల రిగ్గింగ్ గురించి విన్నామని, ఇప్పుడు నామినేషన్ కేంద్రాలనే ఆక్రమించి నామినేషన్ల రిగ్గింగ్‌కు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పులివెందులలో అభ్యర్థులకు పోటీ చేసే అవకాశం ఏది? పులివెందులలో 40 వార్డులుండగా కేవలం 20 వార్డుల్లోనే వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు నామినేషన్లు వేయగలిగారని, ఏడు జెడ్పీటీసీ స్థానాల్లో నాలుగు చోట్ల మాత్రమే పోటీ చేసే పరిస్థితి కల్పించారని అన్నారు. నామినేషన్ పత్రాలను లాక్కోవడం, చించేయడం, పరిశీలన పేరుతో తిరస్కరించడం ద్వారా ప్రత్యర్థులను ఎన్నికల బరిలోకి రాకుండా అడ్డుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ నుంచి పోటీ చేస్తున్న మహిళా అభ్యర్థులు నామినేషన్లు వేయకుండా చెక్‌పోస్టుల వద్ద అడ్డుకోవడం, దాడులు చేయడం, చీరలు లాగడం, నామినేషన్ పత్రాలను చించేయడం వంటి ఘటనలు ప్రజాస్వామ్యానికే మచ్చ అని అన్నారు. పులివెందలలో మా వాళ్లపై చేయి వేస్తే నాపై చేయి వేసినట్టే. అన్యాయం చేసిన ఏ అధికారినీ వదిలిపెట్టం అని పేర్కొన్నారు.

## ప్రాణ ఆస్తి నష్టం జరగకూడదు

**-- అధికారులను ఆదేశించిన సీఎం చంద్రబాబు**

**(అంకుశం, అమరావతి, అక్టోబర్ 27):**



తుఫాన్ ప్రభావంతో ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. అర్నబ్ తుఫాను ప్రభావంపై మంగళవారం క్యాంప్ కార్యాలయం నుంచి సీఎం చంద్రబాబు వివిధ జిల్లాల కలెక్టర్లు, అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. తుఫాను ప్రస్తుత పరిస్థితి, ముందస్తు సన్నద్ధతా చర్యలపై సీఎం దిశా నిర్దేశం చేశారు. ప్రస్తుతం కాకినాడ సమీపంలోని యానాం కు 167 కిలో మీటర్ల దూరంలో అర్నబ్ తుఫాన్ కేంద్రీకృతమైందని సీఎంకు అధికారులు వివరించారు. లోతట్టు ప్రాంతాల్లో ఉన్న వారిని సురక్షిత ప్రాంతాలకు చేర్చేందుకు అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. తుఫాన్ పునరావాస శిబిరాల్లో ఆహారం, తాగునీరు వంటివి అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగితే వీలైనంత త్వరితగతిన పునరుద్ధరించేలా చర్యలు తీసుకోవాలని, ఈదురు గాలుల కారణంగా పడిపోయిన చెట్లు, హోర్డింగులతో రాకపోకలకు అంతరాయం లేకుండా చూడాలని ఆదేశించారు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో ఇప్పటికే సిద్ధంగా ఉన్న ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బలగాలను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## తుపాను.. అలజడి.. భారీ వర్షాలు

**తీరాల్లో నిలిచిపోయిన 30,043 ఫిషింగ్ బోట్లు**

**బాపట్ల--విశాఖపట్నం మధ్య, యానాం సమీపంలో రేపు తీరం దాటే అవకాశం**



**(అంకుశం, అమరావతి, అక్టోబర్ 27):**



బంగాళాఖాతంలో ఏర్పడిన 'అర్నబ్' తుఫాను ప్రభావంతో మంగళవారం తీరప్రాంత జిల్లాల్లో అల్లకల్లోలంగా మారింది. తుఫాను ప్రభావంతో భారీ నుంచి అతి భారీ వర్షాలు, బలమైన ఈదురుగాలులు వీస్తున్నాయి. ముఖ్యంగా శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ ప్రాంతాల్లో ముందస్తు విస్తారంగా వర్షాలు కురుస్తుండటంతో పోలీసులు, రెవెన్యూ, ఇతర శాఖలకు చెందిన అధికారులు ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. బుధవారం ఉదయం నాటికి బాపట్ల--విశాఖపట్నం మధ్య, యానాం సమీపంలో తీరం దాటే అవకాశం ఉందని అధికారులు అంచనా వేశారు. తీరం దాటే సమయంలో గంటకు 115 నుంచి 125 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉండగా, అప్పుడప్పుడు వాటి వేగం 140 కిలోమీటర్ల వరకు పెరగవచ్చని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించారు. భారీ వర్షాలు, బలమైన గాలుల వల్ల పలు ప్రాంతాల్లో చెట్లు, విద్యుత్ స్తంభాలు దెబ్బతినడం, విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగడం, రహదారులపై రాకపోకలకు ఇబ్బందులు తలెత్తాయి.



ఉత్తరాంధ్రలోని శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ జిల్లాలో వర్షంతో పాటు బలమైన గాలులు వీస్తుండటంతో ప్రజలు ఇళ్లకే పరిమితమయ్యారు. విశాఖపట్నం తీరప్రాంతంలో తుఫాను ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని సముద్ర పరిస్థితులపై అధికారులు అప్రమత్తం చేస్తున్నారు. సముద్రం అల్లకల్లోలంగా మారంతో విశాఖ, మచిలీపట్నం, బాపట్ల బీచ్‌లను మూసివేశారు. విద్యుత్ తీగలు తెగిపడటం, చెట్లు కూలిపోవడం, రహదారులపై అడ్డంకులు ఏర్పడటం వంటి పరిణామాలు సంభవించన వెంటనే సిబ్బంది అక్కడికి వెళ్లి సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వ యంత్రాంగం అన్ని చర్యలు తీసుకుంది. తీరాల్లో నిలిచిపోయిన 30,043 ఫిషింగ్ బోట్లు నిలిచిపోయాయి.



## యువ క్రికెటర్లు రంజీ జాతీయ స్థాయికి ఎదగాలి

**అనంతలో ముగిసిన ఆర్డిటి రూరల్ క్రికెట్ టాలెంట్ హంట్ రెండవ దశ అండర్ 15 కార్యక్రమం**

**జిల్లా వ్యాప్తంగా 500 మందికి పైగా హాజరు క్రికెట్ చరిత్రలో రికార్డు**

**మచ్చా రామలింగారెడ్డి  చైర్మన్ ఆర్.డీ.టి క్రికెట్ డెవలప్మెంట్ కమిటీ**









## మున్సిపల్ ఎన్నికలలో వై సీపీ ని గెలిపించండి

**ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట రామిరెడ్డి**



**అంకుశం న్యూస్ ధర్మవరం అక్టోబర్ 27** మున్సిపల్ ఎన్నికలు స్థానికంగా సమస్యలు ఉంటే తెలియజేయవచ్చును కనుక మీ విలువైన ఓటు ఫ్యాన్ గుర్తుకు వేసి వేయించి ధర్మవరం వైసిపి మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి కాచర్ల ఆంజనేయులు గారిని గెలిపించాలని అదేవిదంగా తమ పార్టీ తరుపున పోటీ చేసిన ఆయా వార్డు కౌన్సిలర్లు ని కూడా గెలిపించాలని ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట రామిరెడ్డి కోరారు.ధర్మవరం అభివృద్ధి కోసం తమ పార్టీ కృషి చేస్తుందని, పట్టణ పరిశుభ్రత కోసం త్రాగు నీటి సమస్య పరిష్కారం కోసం ఈ విషయం ధర్మవరం మున్సిపల్ ఓటర్లు గమనించాలని అన్నారు

## 2వ డివిజన్‌లో కాంగ్రెస్ అభ్యర్థి జాహీదా బేగం మెరుపు వేగంతో ప్రచారం ప్రజల్లో విశేష స్పందన

**యం.యం.డి.ఇమామ్....**



**అంకుశం న్యూస్, అనంతపురం, అక్టోబర్:27** అనంతపురం నగరంలోని 2వ డివిజన్ కాంగ్రెస్. పార్టీ కార్పొరేటర్ అభ్యర్థి జాహీదా బేగం మెరుపు వేగంతో భాగ్యనగర్ లో ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇంటింటికీ తిరుగుతూ ప్రజలను కలుసుకుని ఓటు ద్వారా తమకు మద్దతు ఇవ్వాలని కోరుతున్నారు. ఈ సందర్భంగా అనంతపురం నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు యం.యం.డి.ఇమామ్ మాట్లాడుతూ 2వ డివిజన్ లో అందరికీ సుపరిచితురాలు, గతంలో వార్డు వాలంటీర్‌గా పని చేసిన అనుభవం, కరోనా సమయంలో ధైర్యంగా కుటుంబ సమేతంగా సేవలందించిన జాహీదా బేగం కు స్థానిక 2వ డివిజన్ ప్రజా సమస్యలపై మంచి అవగాహన ఉందని తెలిపారు. ప్రజలు ఆమెను ఆశీర్వదించి, తమ అమూల్యమైన, పవిత్రమైన ఓటును హస్తం గుర్తుకు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజాసేవ చేయాలనే సంకల్పంతో ముందుకు వచ్చిన విద్యావంతురాలు జాహీదా బేగం కు ప్రజలు ఓటు ద్వారా తమ మద్దతు అందించాలని కోరారు. ప్రజల సమస్యలను అర్థం చేసుకుని, వారి ఆశయాలకు అనుగుణంగా సేవలందించేందుకు కృషి చేసే అభ్యర్థిని గెలిపించుకోవడం ప్రజల బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు ఎంతో విలువైనదని, జాహీదా బేగం కు తమ ఇంటి బిడ్డగా భావించి తమ అమూల్యమైన ఓటు ను హస్తం గుర్తుకు వేసి కార్పొరేటర్ అభ్యర్థిగా జాహీదా బేగం గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో నగర కాంగ్రెస్ పార్టీ నాయకులు ముజమ్మిల్ , ఎస్.యం.భాష, హాజీ బషీర్ అహ్మద్, సైపుల్లా, జాఫర్, హుస్సేన్, జిలాన్, హమీదా, షాను, చాందిని, ఆసిమ్, ఆజమ్, భాయ్ తదితరులు పాల్గొని అభ్యర్థికి మద్దతు తెలిపారు. ప్రచారంలో ప్రజలు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారని, కాంగ్రెస్ పార్టీకి ప్రజల ఆదరణ లభిస్తోందని నాయకులు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ మళ్లీ తన జెండాను ఎగురవేస్తుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

## అక్టోబర్ 29 నుండి నవంబర్ 01వరకువాల్మీకిపురం శ్రీ పట్టాభిరామ స్వామివారి ఆలయంలో బాలాలయం

**అంకుశం న్యూస్ కడప అక్టోబర్ 27** అన్నమయ్య జిల్లా వాల్మీకిపురంలోని శ్రీ సీతా, రామ, లక్ష్మణ, భరత, శత్రుఘ్న సమేత శ్రీ పట్టాభిరామ స్వామివారి ఆలయం, శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ రంగనాథ స్వామివారి ఆలయాల్లో అక్టోబర్ 29 నుంచి నవంబర్ 1వ తేదీ వరకు బాలాలయం కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా అక్టోబర్ 29వ తేదీ గురువారం సాయంత్రం అంకురార్పణతో కార్యక్రమాలు ప్రారంభమవుతాయి. అక్టోబర్ 30న చతుస్థానార్చన, కళాకర్షణ, ఏకాంతసేవ నిర్వహిస్తారు. అక్టోబర్ 31న చతుస్థానార్చన, ప్రాయశ్చిత్త హోమం, కుంభవాహనం, మహాకుంభాభిషేకం, ద్వారదారు విగ్రహ కళావాహనం, షోడశోపచార పూజ, లఘు పూర్ణాహుతి నిర్వహిస్తారు. నవంబర్ 1వ తేదీ ఆదివారం సప్తమి తిథి, పునర్వసు నక్షత్రం, ధనుర్లగ్న పుష్కరాంశంలో ఉదయం 11 నుంచి 11.30 గంటల వరకు మహాపూర్ణాహుతి నిర్వహిస్తారు. గర్భాలయంలో జీర్ణోద్ధరణ కోసం "బాలాలయం" చేపడతారు. ఇందుకోసం ఆలయంలోని మండపంలో నమూనా ఆలయం ఏర్పాటుచేసి గర్భాలయంలోని మూలవర్ల చిత్రపటాలను ఏర్పాటు చేస్తారు. తదుపరి మహా సంప్రోక్షణ జరిగే వరకు స్వామి, అమ్మవార్లకు నిత్యకైంకర్యాలన్నీ ఇక్కడే నిర్వహిస్తారు.

## అక్టోబర్ 30 నుండి నవంబర్ 01వ నవంబర్ 3న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో మద్యం దుకాణాలను మూసివేయాలి

జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్



**అంకుశం న్యూస్ పుట్టపర్తి,అక్టోబర్ 26:** శ్రీ సత్యసాయి జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో, ఎన్నికలు జరిగే సంబంధిత పోలింగ్ ప్రాంతాల పరిధిలో మద్యం దుకాణాలను మూసివేయాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాలు జారీ చేశారు. ఈ ఆదేశాల ప్రకారం, 2026 నవంబర్ 01వ తేదీన పోలింగ్ ముగిసే సమయానికి ముందు 48 గంటల పాటు, అంటే అక్టోబర్ 30వ తేదీ సాయంత్రం 05 గంటల నుంచి నవంబర్ 01 తేదీ సాయంత్రం 05 గంటల వరకు సంబంధిత పోలింగ్ ప్రాంతాల్లో మద్యం దుకాణాలు మూసివేయాలి. అదేవిధంగా, ఓట్ల లెక్కింపు జరిగే రోజున (నవంబర్ 3న) కూడా ఉదయం 08 గంటల నుండి సంబంధిత ప్రాంతాల్లో మద్యం దుకాణాలు మూసివేయాల్సి ఉంటుంది. శ్రీ సత్యసాయి జిల్లాలోని ఆరు మున్సిపాలిటీల పరిధిలో ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు ఈ చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు.సంబంధిత ప్రాంతాల్లోని మద్యం దుకాణాల నిర్వాహకులు ఈ ఆదేశాలను తప్పనిసరిగా పాటించాలని, ఎన్నికల నియమ నిబంధనలకు అనుగుణంగా సహకరించాలని జిల్లా ఎన్నికల యంత్రాంగం సూచించింది.

# యువ క్రికెటర్లు రంజీ జాతీయ స్థాయికి ఎదగాలి

**అంకుశం న్యూస్అనంతపురం, అక్టోబర్ 27-** అనంతపురం జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నయువ క్రికెటర్లు రాబోవు రోజుల్లో క్రికెట్ లో రాణించి రాష్ట్రస్థాయి, జాతీయస్థాయికి ఎదిగి జిల్లాకు కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని ఆర్డిటి సంస్థ ఇస్తున్న ప్రోత్సాహాన్ని ప్రతి ఒక్క యువ క్రికెటర్ ఉపయోగించుకొని సద్వినియోగం చేసుకోవాలని జిల్లాలో ప్రతిభ ఉన్న యువ క్రికెటర్లను గుర్తించి ప్రోత్సహించాలన్న లక్ష్యంతోనే ఆర్డిటి రూరల్ క్రికెట్ టాలెంట్ కార్యక్రమం జరుగుతున్నదని మచ్చా రామలింగారెడ్డి చైర్మన్ ఆర్డిటి క్రికెట్ డెవలప్మెంట్ కమిటీ అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ముగింపు సమావేశంలో మచ్చ రామలింగారెడ్డి మాట్లాడుతూ అనంతపురం జిల్లాలోని 14 కేంద్రాలలో ఆర్డిటి నిర్వహించిన రూరల్ క్రికెట్ టాలెంట్ హంట్ లో రెండవ దశలో అండర్ 15 విభాగంలో 500 మందికి పైగా క్రికెటర్లు పాల్గొన్నారు వారి ప్రతిభని సెలెక్టర్లు గమనించారని అంతకుముందు నిర్వహించిన మొదటి విడతలో రెండు వేల మంది పైగా యువ క్రికెటర్లు పాల్గొనడం జిల్లా క్రికెట్ చరిత్రలో ఇది ఒక రికార్డ్ అని భవిష్యత్తులో జిల్లాలో యువ క్రికెటర్లకు కొరత లేదని ఈ కార్యక్రమం నిరూపించిందని రాబోవు రోజుల్లో క్రికెట్లో రాణించి జిల్లా క్రీడాకారులు రాష్ట్రస్థాయి జాతీయస్థాయి రంజీ క్రీడాకారులు కావాలన్నదే ఆర్డిటి మంచో ఫెర్రర్ లక్ష్యం అని అందుకోసం జిల్లాలో ప్రతిభ ఉన్న యువ క్రికెటర్లను గుర్తించే కార్యక్రమాన్ని మంచో ఫెర్రర్ గారు నూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని జిల్లాలోని యువ క్రికెటర్లందరూ ఉపయోగించుకున్నారని ఇది ఒక మంచి శుభ పరిణామం అని మచ్చా రామలింగారెడ్డి చైర్మన్ ఆర్డిటి క్రికెట్ డెవలప్మెంట్ కమిటీ అన్నారు అనంతపురం నగరంలోని ఆర్డిటి క్రీడా గ్రామంలోని క్రీడా మైదానం నందు ఆర్డిటి ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం ప్రతిభాన్వేషణ ఎంపికలను నిర్వహించింది. రూరల్ క్రికెట్ టాలెంట్ హంట్ రెండవ దశ అండర్ 15 కార్యక్రమం ముగిసింది ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా, ఆర్‌డిటి క్రికెట్ అభివృద్ధి కమిటీ ఛైర్మన్ మచ్చా రామలింగారెడ్డి, సెలెక్టర్లు యోగానంద , విజయ్ రాజు, రాజేశ్వరి, హరినాథ్ రెడ్డి, రఫీ రాజశేఖర్ ఈనాయతుల్లా ఆర్‌డిటి గ్రాస్‌రూట్స్ కోఆర్డినేటర్ కె.ప్రవీణ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మచ్చా రామలింగారెడ్డి యువ క్రికెటర్లను ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలోని దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడానికి ఆర్‌డిటి ఈ నూతన చొరవ తీసుకుందని, ప్రతిభాన్వేషణ కోసం అనంతపురం నగరంలోని చుట్టుపక్క ప్రాంతాల్లో ఉన్నటువంటి యువ క్రీడాకారులు సమావేశమవడం ఆనందంగా ఉందని, ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి వారి నైపుణ్యాలను మెరుగుపరచడానికి కోచింగ్ శిబిరాలకు పంపుతాము అని తెలిపారు. అనంతపురం నుంచి ప్రతిభ ఉన్న ఎందరో క్రికెటర్లు ఆర్డిటి స్టేడియం ను ఉపయోగించుకొని రంజీ ట్రోఫీ ఆటగాళ్లు కాగలిగారని, టాలెంట్ హంట్ ఎంపికల ద్వారా ప్రతిభావంతులైన ఆటగాళ్లను గుర్తిస్తున్నామని, గ్రామీణ ప్రతిభావంతులైన ఆటగాళ్లకు సరైన క్రికెట్ సౌకర్యాలను వినియోగించుకునేలా చూడటానికి మాజీ భారత, ఆంధ్ర ఆటగాళ్లతో కలిసి చీజూ, రాష్ట్ర జట్ల శిబిరాల వంటి శిబిరాలను నిర్వహించాలను కుంటున్నామని మచ్చా రామలింగారెడ్డి అన్నారు. గ్రామీణ ప్రతిభను ప్రోత్సహించి, వారికి మరింత శిక్షణ ఇవ్వడమే మోంచో ఫెర్రర్ లక్ష్యమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిటి క్రికెట్ కోచ్లు అనంతపురం ఆర్ డి టి కోచ్ ఇనైతుల్లా రఫీ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ ఎంపిక ప్రక్రియలో మొత్తం 90 మంది ఆటగాళ్లు పాల్గొన్నారు.

## ఓటరు మనసు గెలిస్తేనే విజయం!

**- మొక్కుబడి ప్రచారం వద్దు.. ప్రతి ఓటరును వ్యక్తిగతంగా కలవాలి.**

**-- ఎన్నికలను యుద్ధంలా భావించి, చివరి క్షణం వరకు పోరాడాలి.**

**కూటమిఅభ్యర్థులకుఎమ్మెల్యేకాలవ శ్రీనివాసులు హితవు.**



**అంకుశం న్యూస్ రాయదుర్గం రిపోర్టర్ అక్టోబర్ 27.** అభ్యర్థుల గెలుపు ఆయా వార్డుల్లో వారి వ్యక్తిగత శక్తి సామర్థ్యాలతో పాటు ఓటర్ల మనసులను గెలుచుకోవడంపై ఆధారపడి ఉంటుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు సూచించారు. ఎన్నికలను యుద్ధంలా భావించి, ఏమాత్రం సమయం వృథా చేయకుండా గెలుపే లక్ష్యంగా పని చేయాలని కూటమి అభ్యర్థులకు పిలుపునిచ్చారు. రాయదుర్గం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం తెలుగుదేశంతో పాటు బిజెపి, జనసేన మున్సిపల్ వార్డ్ అభ్యర్థులతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన ఎన్నికల ప్రచారంపై దిశానిర్దేశం చేశారు. కూటమి పార్టీల అభ్యర్థులందరూ సమన్వయంతో, పరస్పర సహకారంతో పనిచేసి విజయాన్ని సాధించాలని ఆకాంక్షించారు. ప్రచారాన్ని మొక్కుబడిగా నిర్వహించి, ఏదో చేశామంటే చేశామన్నట్లుగా వ్యవహరిస్తే ఇబ్బందులు తప్పవని హెచ్చరించారు. అలాంటి నిర్లక్ష్య ధోరణి పార్టీకి, వ్యక్తిగతంగా తమకు కూడా చెడ్డపేరు తెస్తుందని స్పష్టం చేశారు. ప్రతి అభ్యర్థి ముందుగా తమ వార్డులోని ఓటర్ల పూర్తి వివరాలను తెలుసుకోవాలని సూచించారు. ఏయే సామాజిక వర్గాలకు చెందిన ఓటర్లు ఎంతమంది ఉన్నారు, వారిలో ఎంతమంది స్థానికంగా నివసిస్తున్నారు, ఉపాధి లేదా ఇతర పనుల నిమిత్తం ఎంతమంది ఇతర ప్రాంతాల్లో ఉంటున్నారనే విషయాలను గుర్తించాలన్నారు. ఇతర ప్రాంతాల్లో నివసిస్తున్న ఓటర్ల వివరాలను వారి బంధువులు, సన్నిహితుల ద్వారా తెలుసుకొని, పోలింగ్ రోజున వారు వచ్చి ఓటు వేసేలా ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. కూటమి పార్టీలకు చెందిన ఒక్క ఓటు కూడా చేజారకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని చెప్పారు. ఆయా వార్డుల్లో స్థానిక నాయకుల సహకారంతోనే ప్రచారం నిర్వహించాలని, అభ్యర్థుల వెంట స్థానికులు ఉంటే ఓటర్లలో విశ్వాసం పెరుగుతుందన్నారు. కేవలం వీధుల్లో తిరిగి ప్రచారం చేసినంత మాత్రాన సరిపోదని, ప్రతి ఇంటికీ వెళ్లి ఓటర్లను వ్యక్తిగతంగా కలిసి ఓట్లు అభ్యర్థించాలని స్పష్టం చేశారు. ప్రజలతో మమేకమై, వారి సమస్యలను తెలుసుకుంటూ ముందుకు సాగాలని సూచించారు. ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తూ అభివృద్ధి పనులు చేపడుతోందని, కూటమి పార్టీలకు ప్రజల్లో బలమైన మద్దతు ఉందని పేర్కొన్నారు. అయితే, ఈ పరిస్థితులను చూసి తామే గెలిచిపోతామనే ధీమాతో నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదన్నారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అభ్యర్థులకు అనుకూలంగా ఉన్నప్పటికీ, ప్రచారాన్ని తేలికగా తీసుకొని బాధ్యతారహితంగా వ్యవహరిస్తే ప్రతికూల ఫలితాలు ఎదురయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. కొంతమంది అభ్యర్థుల్లో ఇప్పటికీ గెలుపుపై అతివిశ్వాసం, నిర్లక్ష్య ధోరణి కనిపిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఓటర్లను కలవకుండా, ఓట్లు అభ్యర్థించకుండా ఉండిపోతే పోలింగ్ అనంతరం ఎదురయ్యే పరిణామాలకు వారే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఓటర్ల మనసులను ఎవరు గెలుచుకుంటారో వారే విజయానికి చేరువవుతారని పేర్కొన్నారు. ఇప్పటికీ కొంతమంది అభ్యర్థులు తమ వార్డుల్లోని ఓటర్ల వివరాలను పూర్తిస్థాయిలో తెలుసుకునే ప్రయత్నం చేయకపోవడం ఆందోళన కలిగిస్తోందన్నారు. కనీసం బి ఎల్ వో లతో కొంతసేపు మాట్లాడి, వారి ద్వారా ఓటర్ల సమగ్ర వివరాలు తీసుకోవడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. గెలుపుపై తపన, కష్టపడే తత్వం పోలింగ్ ముగిసే చివరి క్షణం వరకు కొనసాగాలని, అప్పుడే మెరుగైన ఫలితాలు సాధించగలుగుతామని స్పష్టం చేశారు. ప్రచారంలో అభ్యర్థుల బలం, బలగం స్పష్టంగా కనిపించాలన్నారు. ఏదైనా వార్డులో స్థానిక నాయకులు ప్రచారానికి సహకరించకపోతే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. సంబంధిత నాయకులతో మాట్లాడి వారిని కూడా ప్రచారంలో భాగస్వాములను చేస్తామని, తద్వారా కూటమి అభ్యర్థుల విజయానికి సమష్టిగా కృషి చేస్తామని తెలిపారు. ఎన్నికలను యుద్ధంలా భావించి, ఒక్క క్షణం కూడా వృథా చేయకుండా ప్రజలతో మమేకమై పనిచేయాలన్నారు. చివరి వరకు పట్టుదలతో, సమన్వయంతో కృషి చేసినప్పుడే విజయతీరాలకు చేరుకోగలుగుతామని అభ్యర్థులకు ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు హితవు పలికారు.ఈ కార్యక్రమంలో ఎంపీ అంబికా లక్ష్మీ నారాయణ, పరిశీలకులు గుర్రప్ప,పట్టణ అధ్యక్షుడు బండి కృష్ణ మూర్తి, చైర్మన్ అభ్యర్థి టంకశాల హనుమంతు,అభ్యర్థుల బండి భారతి,ప్రశాంతి, సుమలత, కందే గోపి,సంపత్ కుమారి, ప్రవీణ్,డాక్టర్ శ్రీ రామి రెడ్డి, ప్రవీణ్,ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## కదిరి 37వ వార్డులో కూటమి ఎన్నికల ప్రచారం

**ఇంటింటా ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్**



**అంకుశం న్యూస్,కదిరి,అక్టోబర్:27:** కదిరి పట్టణంలోని 37వ వార్డులో మున్సిపల్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ 37వ వార్డులో ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకుంటూ కూటమి అభ్యర్థులకు మద్దతు కోరారు.ఈ సందర్భంగా ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ, కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను,కదిరి నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమం,అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతోందని తెలిపారు.నవంబర్ 1వ తేదీన జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో చైర్‌పర్సన్ అభ్యర్థి శ్రీమతి షేక్ అర్షియా భాను గారితో పాటు,37వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి ఎస్. రూప గారికి మద్దతు తెలపాలని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ప్రజలను కోరారు.ప్రచారంలో స్థానిక ప్రజలు నాయకులకు ఆత్మీయ స్వాగతం పలుకుతూ తమ అభిమానాన్ని వ్యక్తం చేశారు.ప్రజలతో మమేకమై వారి అభిప్రాయాలను తెలుసుకుంటూ, కదిరి పట్టణ అభివృద్ధి,ప్రజా సంక్షేమానికి సంబంధించిన అంశాలను వివరించారు. ఎన్నికల్లో ప్రతి ఓటు విలువైనది.ప్రజలు తమ ఓటు హక్కును బాధ్యతాయుతంగా వినియోగించుకుని,అభ్యర్థుల హామీలు,అభివృద్ధి ప్రణాళికలు,ప్రజా సేవకు సంబంధించిన అంశాలను పరిశీలించి నిర్ణయం తీసుకోవాలని కోరారు.ప్రజాస్వామ్య ప్రక్రియలో చురుకుగా పాల్గొని తమ అభిప్రాయాన్ని ఓటు ద్వారా తెలియజేయాలని పిలుపునిచ్చారు.37వ వార్డులో ఇంటింటా ప్రచారం ద్వారా ప్రజలతో నేరుగా మమేకమవుతూ ఎన్నికల ప్రచారం కొనసాగించారు.

## రాప్తాడు జెడ్పీటీసీ టీడీపీ అభ్యర్థిగా గుండ్లమడుగు జయలక్ష్మికి బి-ఫామ్ అందజేత



**రాప్తాడు అంకుశం న్యూస్ అక్టోబర్ 27** నియోజకవర్గ కేంద్రం ?రాప్తాడు మండలంలో ప్రజలకు అన్ని పార్టీలకంటే ఎక్కువగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేశామని, తెలుగు దేశం పార్టీ ఎప్పుడూ ప్రజల పక్షానే ఉంటుందని ఎమ్మెల్యే పరిటాల సునీత పేర్కొన్నారు. రాప్తాడు జెడ్పీటీసీ టీడీపీ అభ్యర్థిగా టిడిపి సీనియర్ నాయకుడు గోనిపట్ల శీనా సతీమణి గుండ్లమడుగు జయలక్ష్మి ఎమ్మెల్యే పరిటాల ఎమ్మెల్యే పరిటాల సునీత చేతుల మీదుగా అధికారికంగా బి-ఫామ్ అందుకున్నారు. ఈ సందర్భంగా రాప్తాడు జెడ్పీటీసీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న జయలక్ష్మిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు మరియు శ్రేయోభిలాషులకు ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

## నగర రూపురేఖలు మార్చేలా కూటమి మ్యానిఫెస్టో ఉందన్న

**బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు,ఎంపీ పురందేశ్వరి**



**అంకుశం న్యూస్, అనంతపురం, అక్టోబర్:27** ప్రధాన మంత్రి మోదీ గారి ఆలోచన, ముఖ్యమంత్రి చంద్రబాబు యుక్తి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ శక్తితోనే రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమంతో పాలన సాగుతోందని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. అనంతపురం అర్బన్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆమె ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, మంత్రి సత్యకుమార్, మేయర్ అభ్యర్థి అజేష్ బాబు, ఎమ్మెల్సీ దళవాయి రమాదేవి తో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. నగరంలో ప్రచారం, కూటమి మ్యానిఫెస్టోను వివరించారు. 2024 ఎన్నికలకు ముందు రాష్ట్రంలో విధ్వంసకర, విద్వేషపూరితమైన పాలనతో అభివృద్ధి పూర్తిగా గాడి తప్పిందని పురందేశ్వరి గారు మండిపడ్డారు. మళ్లీ రాష్ట్రాన్ని ప్రగతి పథంలోకి తెస్తామన్న నమ్మకంతోనే ప్రజలు కూటమికి అఖండమైన మెజారిటీతో పట్టం కట్టారన్నారు. గత రెండున్నరేళ్లుగా ప్రధానమంత్రి మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నామని చెప్పారు. మోదీ ఆలోచనా శక్తి, చంద్రబాబు యుక్తి, పవన్ కళ్యాణ్ శక్తి. ఈ మూడు శక్తులు కలవడం వల్లే రాష్ట్రం వేగంగా ముందుకు సాగుతోందని కొనియాడారు. 2019-24 మధ్య వైసిపి ప్రభుత్వం అమృత్-1 పథకం కింద కేంద్రం ఇచ్చిన రూ. 175 కోట్లలో కేవలం రూ. 65 కోట్లు మాత్రమే వాడి మిగిలిన నిధులను ఏం చేసిందో తెలియదని, అప్పట్లో జరిగిన అభివృద్ధి కేవలం వైసీపీ నాయకుల జేబులకే పరిమితమైందని ధ్వజమెత్తారు. కానీ తమ కూటమి ప్రభుత్వం ఈ రెండున్నరేళ్లలోనే అనంతపురం తాగునీటి ప్రాజెక్ట్ కోసం రూ.700 కోట్లు కేటాయించిందన్నారు. ఇందులో కేంద్రం ఇచ్చిన రూ.400 కోట్లతో పాటు రూ. 300 కోట్ల బ్యాంక్ నిధులను కూడా తీసుకొచ్చామని వెల్లడించారు. నగర డ్రైనేజీ వ్యవస్థకు నిధులు మంజూరయ్యాయని వివరించారు. గత ప్రభుత్వం పేదలకు ఇళ్లు ఇవ్వకపోగా, ప్రస్తుతం తమ ప్రభుత్వం ఇళ్ల నిర్మాణాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని వివరించారు. వైసిపి పాలనలో ఒక్క పరిశ్రమ కూడా రాలేదని, కూటమి వచ్చాక రేమాండ్స్ లాంటి మూడు పెద్ద పరిశ్రమలు వచ్చాయన్నారు. కిసాన్ రైలు ద్వారా ఈ ప్రాంత ఉద్యాన పంటలైన అరటి, దానిమ్మలను 85 శాతం ఇతర ప్రాంతాలకు ఎగుమతి చేస్తూ రైతులకు అండగా నిలిచామని చెప్పారు. 'అణగదొక్కిన వారికి నేనున్నా' అనే పవన్ తత్వం, 'సమాజమే దేవాలయం' అనే టీడీపీ సిద్ధాంతం, 'సబ్ కా వికాస్' అనే మోదీ నినాదంతో కూటమి ముందుకు సాగుతోందన్నారు. 62 డివిజన్లలో అభ్యర్థులతో పాటు మేయర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న శ్రమించే నైజం ఉన్న యువకుడు అజేష్ బాబును ఆశీర్వదించాలని కోరారు. కూటమి విడుదల చేసిన మేనిఫెస్టో ప్రకారం అనంత సాగరం చెరువును ట్యాంక్ బండ్ తరహాలో అభివృద్ధి చేస్తామని, డంపింగ్ యార్డ్ రహిత నగరంగా మారుస్తామని భరోసా ఇచ్చారు. నామినేషన్లు చించేశారంటూ వైసీపీ నేతలు చేస్తున్న ఆరోపణలు నిరాధారమని, గతంలో వారు నేర్పిన విద్యలనే ఇప్పుడు గుర్తు చేసుకుంటున్నారన్నారు. ఓటమి భయంతోనే ఆడలేక మద్దెల అన్న చందంగా వారు ఇలా ఏడుస్తున్నారని పురందేశ్వరి ఎద్దేవా చేశారు.

# కదులుతున్న రైలు నుంచి పడి వ్యక్తికి తీవ్ర గాయాలు..

## బైక్‌పై 5 కి.మీ మోసుకొచ్చి ప్రాణాలు కాపాడిన 108 సిబ్బంది!

**రాప్తాడు అంకుశం న్యూస్ అక్టోబర్ 27** కదులుతున్న రైలు నుంచి ప్రమాదవశాత్తు జారిపడి ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. ఈ ఘటనలో 108 అంబులెన్స్ సిబ్బంది (పైలట్ మన్నల రాము, ఈఎంటీ రామాంజినేయులు) అత్యంత సమయస్ఫూర్తితో వ్యవహరించి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. ప్రమాదం జరిగిన స్థలానికి అంబులెన్స్ వెళ్లేందుకు రోడ్డు మార్గం లేకపోవడంతో, బైక్‌పై సుమారు 5 కిలోమీటర్ల మేర బాధితుడిని మోసుకొచ్చి ఆసుపత్రికి తరలించారు.

**?సంఘటన వివరాలు:**

?ధర్మవరం రైల్వే సీఐ హారూన్ బాషా తెలిపిన వివరాల ప్రకారం.. ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఒక వ్యక్తి మైసూర్ ఎక్స్‌ప్రెస్ లో మధురై నుంచి బెంగళూరు వైపు ప్రయాణిస్తున్నాడు. ప్రయాణంలో భాగంగా చిగిచెర్ల- జంగాలపల్లి - రైల్వే స్టేషన్ల మధ్య రైలు తలుపు దగ్గర నిలబడగా, ప్రమాదవశాత్తు కింద పడిపోయాడు.

?అదే సమయంలో ట్రాక్ పరిశీలిస్తున్న ట్రాక్‌మ్యాన్ గాయపడిన వ్యక్తిని గుర్తించి వెంటనే 108 సిబ్బందికి సమాచారం అందించాడు. సమాచారం అందుకున్న వెంటనే 108 పైలట్ రాము, ఈఎంటీ రామాంజనేయులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. అయితే, ప్రమాద స్థలానికి అంబులెన్స్ వెళ్లేందుకు సరైన దారి లేకపోవడంతో సిబ్బంది ఏమాత్రం వెనుకంజ వేయలేదు.

**సాహసోపేతంగా ప్రాథమిక చికిత్స:**

లైన్‌మ్యాన్ ద్విచక్ర వాహనం (బైక్) సహాయంతో తీవ్ర గాయాలతో ఉన్న బాధితుడిని ద్విచక్రవాహనంపై ఎక్కించు కుని, సుమారు 5 కిలోమీటర్ల దూరం కష్టపడి అంబులెన్స్ ఉన్న ప్రాంతానికి చేర్చారు. ఈ క్రమంలో పైలట్ బట్టలు కూడా రక్తంతో తడిసిపోయాయి. అక్కడి నుంచి వెంటనే అంబులెన్స్‌లో ప్రాథమిక చికిత్స అందిస్తూ అనంతపురం ప్రభుత్వ సర్వజనాసుపత్రి (++ం) కి తరలించారు. ప్రస్తుతం బాధితుడు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడని, అతని పరిస్థితి విషమంగా ఉందని పోలీసులు తెలిపారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న వ్యక్తిని కాపాడేందుకు 108 సిబ్బంది ప్రదర్శించిన సమయస్ఫూర్తిని, సాహసాన్ని స్థానికులు మరియు అధికారులు విశేషంగా అభినందించారు.




## మనమరాలి గెలుపుకోసం 96 ఏళ్ల తాత వైసిపి తరుపున ఎన్నికల ప్రచారం



**కాకినాడ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ అక్టోబర్ 27:** స్థానిక సంస్థలకు జరగనున్న ఎన్నికల నేపథ్యంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరఫున పెదపూడి-1 ఎంపీటీసీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కొంగర విజయలక్ష్మి గారి విజయాన్ని ఆకాంక్షిస్తూ 96 సంవత్సరాల వయస్సు ఉన్న ఆమె తాత కొంగర అబ్బు గారు కూడా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. వయోభారాన్ని సైతం లెక్కచేయకుండా తన మనుమరాలిని ఎలాగైనా గెలిపించుకోవాలనే బలమైన ఆశయంతో ఆయన ఇంటింటికీ తిరిగి ప్రజలను నేరుగా కలుసుకున్నారు. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ, ఫ్యాను గుర్తుపై ఓటు వేసి విజయలక్ష్మి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ఓటర్లను స్వయంగా అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చైర్మన్ అభ్యర్థి మేడిశెట్టితో పాటు కూటమి అభ్యర్థులను గెలిపించండి-మంత్రి సుభాష్

**ప్రజలతో మమేకమవుతూ..చేసిన అభివృద్ధిని వివరిస్తూ ప్రజల మద్దతు కోరిన మంత్రి సుభాష్**

**9, 24వ వార్డుల్లో మంత్రి వాసంశెట్టి సుభాష్ విస్తృత ప్రచారం**

**రాష్ట్ర పునర్నిర్మాణమే లక్ష్యం.. సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం**



**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ అక్టోబర్ 26:** రామచంద్రపురం పట్టణాన్ని అభివృద్ధి పథంలో మరింత ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యంగా కూటమి నాయకులు ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పట్టణంలోని 9, 24వ వార్డుల్లో విస్తృతంగా పర్యటించి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ కూటమి అభ్యర్థి మేడిశెట్టి శేషారావుతో పాటు 9వ వార్డు అభ్యర్థి చిక్కం రామ శ్రీనివాసరావు, 24వ వార్డు అభ్యర్థి కొండపల్లి విశ్వతేజకు మద్దతుగా ప్రజలను కలుసుకున్నారు. ప్రజలతో నేరుగా మమేకమవుతూ కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. పట్టణ ప్రగతి, ప్రజా సంక్షేమం కొనసాగేందుకు కూటమి అభ్యర్థులకు తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడంతో పాటు ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని మంత్రి స్పష్టం చేశారు.

గత వైసీపీ ప్రభుత్వ పాలనపై మంత్రి సుభాష్ విమర్శలు గుప్పించారు. అభివృద్ధి కార్యక్రమాలకు తగిన ప్రాధాన్యత ఇవ్వకుండా రాష్ట్రాన్ని పలు రంగాల్లో వెనక్కి నెట్టారని ఆరోపించారు. రాష్ట్రానికి పెట్టుబడులు, మౌలిక సదుపాయాలు, కీలక ప్రాజెక్టులు ఎంతో అవసరమని, వాటిని వేగవంతం చేయడం ద్వారానే భవిష్యత్తులో మరిన్ని ఉపాధి అవకాశాలు, ఆర్థిక ప్రగతి సాధ్యమవుతాయని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ నాయకత్వంలో రాష్ట్రాన్ని అభివృద్ధి, పెట్టుబడులు, ఉపాధి అవకాశాల రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌కు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావడమే లక్ష్యంగా పాలన సాగుతోందన్నారు. మున్సిపల్ చైర్మన్ కూటమి అభ్యర్థి మేడిశెట్టి శేషారావు మాట్లాడుతూ.. రామచంద్రపురం నియోజకవర్గంతో పాటు పట్టణంలో మంత్రి వాసంశెట్టి సుభాష్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలు గమనించాలని కోరారు. ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలు, ప్రజారోగ్యానికి సంబంధించిన కార్యక్రమాల అమలులో మంత్రి చేస్తున్న కృషిని పరిశీలించి ఓటు వెయ్యాలని విజ్ఞప్తి చేశారు. పట్టణ అభివృద్ధిని నిరంతర ప్రక్రియగా కొనసాగించేందుకు స్థానిక సంస్థల్లో ప్రజల సమస్యలపై అవగాహన కలిగిన ప్రతినిధులు అవసరమని పేర్కొన్నారు. చైర్మన్ అభ్యర్థిగా తనకు, 9వ వార్డు అభ్యర్థి చిక్కం రామ శ్రీనివాసరావుకు, 24వ వార్డు అభ్యర్థి కొండపల్లి విశ్వతేజకు ప్రజలు మద్దతు తెలిపి గెలిపించాలని కోరారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తూ పట్టణ అభివృద్ధికి కట్టుబడి ఉంటామని, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. 9, 24వ వార్డుల్లో సాగిన ప్రచారంలో మంత్రి సుభాష్, మేడిశెట్టి శేషారావు, ఇతర కూటమి నాయకులు ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలుసుకున్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో కూటమి నాయకులు నారపు రెడ్డి బలరాం, కంచుమర్తి బాబురావు, గణేష్ శర్మ, పోలిశెట్టి శ్రీనివాస్, కొండ్రెడ్డి శ్రీనివాసరావు, తాళాబత్తుల మురళి, బ్రహ్మం, వైట్ల ప్రకాష్, దత్తు తదితరులతో పాటు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మొదటి జీతంతో స్వామివారికి పల్లకి బహుకరించిన యువసాఫ్ట్ వేర్ ఉద్యోగి అమ్మిరెడ్డి

**సనాతన ధర్మం కాపాడుటలో యువత పాత్ర ఎంతో కీలకం**



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ అక్టోబర్ 27:** అనపర్తి గ్రామానికి చెందిన అమ్మి రెడ్డి టీవీఎస్ షోరూం అధినేత కర్రి వెంకటరెడ్డి అనురాధ దంపతుల తనయుడు అమ్మిరెడ్డి సాఫ్ట్వేర్ ఉద్యోగంలో తొలి జీతంతో లక్ష రూపాయలు విలువగల పల్లకిని తయారు చేయించి స్వామివారికి సమర్పించి భక్తిని చాటుకున్నారు , అమ్మి రెడ్డి ఐ బీ ఎం సంస్థ బెంగళూరు నందు ఏ ఐ సాఫ్ట్వేర్ డెవలప్మెంట్ ఇంజనీర్ గా విధులు నిర్వహిస్తూ తొలి జీతాన్ని పుట్టకొండ లక్ష్మీనరసింహ స్వామి పల్లకి లక్ష రూపాయలతో తయారు చేయించి, ఆలయ కమిటీకి అందజేశారు, స్వామి వారిపై భక్తితో అమ్మి రెడ్డి స్వామివారికి సమర్పించి స్ఫూర్తిగా నిలిచారని ఈవో వడ్డాది సూర్యనారాయణ, అనువంశిక ధర్మకర్త అనంత ఆచార్యులు ప్రశంసించారు, దాతల ముందుకు వచ్చి ఆలయ అభివృద్ధికి సహకరించి సనాతన ధర్మాన్ని కాపాడాలని కోరారు. పల్లకి దాత అమ్మిరెడ్డిని సత్తి వెంకట కృష్ణారెడ్డి, సత్తి పుల్లారెడ్డి, తేతలి బాపిరెడ్డి, తేతలి విశ్వనాథరెడ్డి, సత్తి అయ్యప్పరెడ్డి లు అభినందించారు.

## స్థానిక ఎన్నికలపై బిక్కవోలు వైసిపి నాయకులతో చర్చించిన మాజీ ఎమ్మెల్యే సత్తి



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ అక్టోబర్ 27:** స్థానిక సంస్థల ఎన్నికలలో బిక్కవోలు గ్రామంలో కొంతమంది వైయస్ఆర్ సిపి సానుభూతిపరులు ఇండిపెండెంట్ అభ్యర్థులుగా నామినేషన్ దాఖలు చేయడంతో తలెత్తిన పరిస్థితులను అనపర్తి నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి మంగళవారం అనపర్తిలో బిక్కవోలు మండల యువజన విభాగం మాజీ అధ్యక్షులు గువ్వల సత్తిరెడ్డి తదితరులతో చర్చించారు. చర్చలు ఫలించడంతో రెబల్ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసిన పల్లి రాజశేఖర్, నరాలశెట్టి నాని, బొబ్బిలి శ్రీనివాస్, దుళ్ళ జీవన్ కుమార్, మెడిశెట్టి సతీష్ ఉపసంహరించుకున్నారు. విభేదాలకు తావ లేకుండా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయం కోసం అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి పార్టీ నాయకులకు సూచించారు. ఈ సమావేశంలో అనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ లు జంగా వీర వెంకట సుబ్బారెడ్డి, సబ్బెళ్ళ కృష్ణారెడ్డి, యువజన విభాగం నాయకులు తొండాపు సాయిరాం, మానుకొండ రాజా, తదితరులు పాల్గొన్నారు.

## 27 వ వార్డు టీడీపీ అభ్యర్థి శ్రీ శైలం పురుషోత్తం గౌడ్ ప్రచారం....

**వార్డు అభివృద్ధి మా లక్ష్యం**




**అంకుశం న్యూస్ ధర్మవరం అక్టోబర్ 27** ధర్మవరం 27 వ వార్డు తెలుగుదేశం అభ్యర్థి శ్రీ శైలం పురుషోత్తం గౌడ్ మంగళవారం మాట్లాడుతూ ధర్మవరం తెలుగు దేశం కంచుకోట కూటమి అభ్యర్థుల విజయం ఖాయం అన్నారు. ధర్మవరం నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి పరిటాల శ్రీ రామ్ ఆదేశాల మేరకు కూటమి విజయం కోసం ప్రచారం చేశామన్నారు. ఈ సందర్భంగా వార్డులో టీడీపీ మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి పరిసే సుధాకర్ విజయం కోసం వార్డులో ప్రచారం చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయాలు నిజం చేస్తామన్నారు

## హరీష్ రెడ్డితో ఆత్మీయ పలకరింపు

**ఎన్‌పీ కుంట మండలంలో ఎగిరేది వైసీపీ జెండానే పూల శ్రీనివాస్ రెడ్డి**

**ప్రజల ఆదరణతో యువత బలంతో ఎన్‌పీ కుంటలో వైసీపీ విజయమే లక్ష్యం!పూల శ్రీనివాస్ రెడ్డి**



**అంకుశం న్యూస్,ఎన్.పీ.కుంట,అక్టోబర్:27:** ఎన్‌పీ కుంట మండలానికి చెందిన హరీష్ రెడ్డిని ఆత్మీయంగా పలకరించి,వారి కుటుంబంతో పూల శ్రీనివాస రెడ్డి స్నేహపూర్వకంగా ముచ్చటించారు.ఈ సందర్భంగా వైసీపీ రాష్ట్ర కార్యదర్శి పూల శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ హరీష్ రెడ్డి యువకుడిగా ప్రజలతో మమేకమై,కష్టపడి పనిచేసే మనస్తత్వం ఉన్న వ్యక్తి.వారి కుటుంబానికి ప్రజలతో మంచి అనుబంధం ఉంది.అందుకే రాబోయే జడ్పీటీసీ ఎన్నికల్లో ఎన్‌పీ కుంట మండల ప్రజలు హరీష్ రెడ్డి కుటుంబాన్ని ఆదరిస్తారనే పూర్తి నమ్మకం ఉంది.ఎన్‌పీ కుంట మండలంలో జడ్పీటీసీ స్థానాన్ని వైసీపీ కైవసం చేసుకోవడం ఖాయం"అని వైసీపీ రాష్ట్ర కార్యదర్శి పూల శ్రీనివాసరెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో ముసల్ రెడ్డి హరీష్ రెడ్డి కన్వీనర్ రంగారెడ్డి,పుల్లారెడ్డ ఇతర ముఖ్య నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

## మందుల కంపెనీల కోసమే మొత్తం వ్యవస్థ పనిచేస్తోందా?

ఔషధాల ఎంఆర్‌పీకి, రిటైలర్లు కొను గోలు చేసే ధర మధ్య భారీ వ్యత్యాసం ఉండటంపై సుప్రీంకోర్టు తీవ్ర అస హనం వ్యక్తం చేసింది. ఔషధ తయారీ దారులకు అనుకూలంగా వ్యవస్థ మొత్తం ఎందుకు పనిచేస్తోందని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. మందుల ధరల నియంత్రణకు బాధ్యత వహించే నేషనల్ ఫార్మాస్యూటికల్ ప్రైసింగ్ అథారిటీ (ఎన్‌పీపీఏ) కూడా పూర్తిగా నిర్వీర్యమైన సంస్థలా కనిపిస్తోందని వ్యాఖ్యానించింది. దేశంలో మందుల ధరల దాఖలపై రెండు పిటిషన్లపై జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాతో కూడిన ధర్మాసనం మంగళవారం విచారణ చేపట్టింది. మందుల ఎంఆర్‌పీకి, రిటైలర్లకు వాటిని విక్రయించే ధరకు మధ్య ఉన్న భారీ తేడాను ప్రస్తావిస్తూ, ఇలాంటి పరిస్థితి ప్రభుత్వ పర్యవేక్షణలోనే కొనసాగుతోందని పేర్కొంది. ఔషధ తయారీదారులకు ప్రయోజనం చేకూర్చేలా మొత్తం వ్యవస్థ ఎందుకు పనిచేస్తోందని ప్రశ్నించింది. ఇదంతా ప్రభుత్వ కళ్ల ముందే జరుగుతోందని వ్యాఖ్యానించింది. ధరల వ్యత్యాసాన్ని ఇలాగే నియంత్రణ లేకుండా కొనసాగనివ్వాలా? అని నిలదీసింది. ఇదంతా ప్రభుత్వ కళ్ల ముందే జరుగుతోందని వ్యాఖ్యానించింది.

**రూ.11 వేల మందు రూ.1.30 లక్షల ధర!**

మందుల కొనుగోలు ధరకు, రోగులకు విక్రయించే ధరకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని ధర్మాసనం ప్రస్తావించింది. రూ.11 వేలకే లభించే మందును రూ.1.30 లక్షలకు విక్రయించడాన్ని ధరల సర్దుబాటుగా ఎలా పరిగణిస్తారని ప్రశ్నించింది. ధరల పెరుగుదలపై ప్రభుత్వం ఇప్పటివరకు ఇచ్చిన వివరణలు సంతృప్తికరంగా లేవని అభిప్రాయపడింది. రిటైలర్లు రూ.15కు కొనుగోలు చేసే డ్రిప్ లైన్‌ను రూ.250కు విక్రయిస్తున్న ఉదంతాన్ని కూడా కోర్టు ప్రస్తావించింది. ఇలాంటి భారీ వ్యత్యాసాలు కొనసాగుతుంటే ఔషధ ధరల నియంత్రణ ఉత్తర్వు (డీపీసీవో) ఉద్దేశం ఏమిటని ప్రశ్నించింది. ధరల నియంత్రణ సంస్థ ఎన్‌పీపీఏ పనితీరు పూర్తిగా నిర్వీర్యమైనట్లు కనిపిస్తోందని వ్యాఖ్యానించింది. దేశంలో మందుల ధరలు ప్రపంచంలోని ఇతర దేశాలతో పోలిస్తే తక్కువగా ఉన్నాయని కేంద్రం తరఫున అదనపు సొలిసిటర్ జనరల్ ఐశ్వర్య భాటి వాదించారు. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ, తలసరి ఆదాయం తక్కువగా ఉన్న దేశంలో మందుల ధరలను ఇతర దేశాలతో పోల్చి మాత్రమే అందుబాటులో ఉన్నాయా లేదా అన్నది

## నగర రూపురేఖలు మార్చేలా కూటమి మ్యానిఫెస్టో ఉందన్న బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు,ఎంపీ పురందేశ్వరి

అంకుశం న్యూస్, అనంతపురం, అక్టోబర్:27 ప్రధాన మంత్రి మోదీ గారి ఆలోచన, ముఖ్యమంత్రి చంద్రబాబు యుక్తి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ శక్తితోనే రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమంతో పాలన సాగుతోందని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. అనంతపురం అర్బన్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆమె ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, మంత్రి సత్యకుమార్, మేయర్ అభ్యర్థి అజేష్ బాబు, ఎమ్మెల్సీ దళవాయి రమాదేవి తో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. నగరంలో ప్రచారం, కూటమి మ్యానిఫెస్టోను వివరించారు. 2024 ఎన్నికలకు ముందు రాష్ట్రంలో విధ్వంసకర, విద్వేషపూరితమైన పాలనతో అభివృద్ధి పూర్తిగా గాడి తప్పిందని పురందేశ్వరి గారు మండిపడ్డారు. మళ్లీ రాష్ట్రాన్ని ప్రగతి పథంలోకి తెస్తామన్న నమ్మకంతోనే ప్రజలు కూటమికి అఖండమైన మెజారిటీతో పట్టం కట్టారన్నారు. గత రెండున్నరేళ్లుగా ప్రధానమంత్రి మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నామని చెప్పారు. మోదీ ఆలోచనా శక్తి, చంద్రబాబు యుక్తి, పవన్ కళ్యాణ్ శక్తి. ఈ మూడు శక్తులు కలవడం వల్లే రాష్ట్రం వేగంగా ముందుకు సాగుతోందని కొనియాడారు. 2019-24 మధ్య వైసిపి ప్రభుత్వం అమృత్-1 పథకం కింద కేంద్రం ఇచ్చిన రూ. 175 కోట్లలో కేవలం రూ. 65 కోట్లు మాత్రమే వాడి మిగిలిన నిధులను ఏం చేసిందో తెలియదని, అప్పట్లో జరిగిన అభివృద్ధి కేవలం వైసీపీ నాయకుల జేబులకే పరిమితమైందని ధ్వజమెత్తారు. కానీ తమ కూటమి ప్రభుత్వం ఈ రెండున్నరేళ్లలోనే అనంతపురం తాగునీటి ప్రాజెక్ట్ కోసం రూ.700 కోట్లు కేటాయించిందన్నారు. ఇందులో కేంద్రం ఇచ్చిన రూ.400 కోట్లతో పాటు రూ. 300 కోట్ల బ్యాంక్ నిధులను కూడా తీసుకొచ్చామని వెల్లడించారు. నగర డ్రైనేజీ వ్యవస్థకు నిధులు మంజూరయ్యాయని వివరించారు. గత ప్రభుత్వం పేదలకు ఇళ్లు ఇవ్వకపోగా, ప్రస్తుతం తమ ప్రభుత్వం ఇళ్ల నిర్మాణాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని వివరించారు. వైసిపి పాలనలో ఒక్క పరిశ్రమ కూడా రాలేదని, కూటమి వచ్చాక రేమాండ్స్ లాంటి మూడు పెద్ద పరిశ్రమలు వచ్చాయన్నారు. కిసాన్ రైలు ద్వారా ఈ ప్రాంత ఉద్యాన పంటలైన అరటి, దానిమ్మలను 85 శాతం ఇతర ప్రాంతాలకు ఎగుమతి చేస్తూ రైతులకు అండగా నిలిచామని

## టీడీపీ ఎంపీటీసీ అభ్యర్థుల బి-ఫారాల సమర్పణ



**రాప్తాడు అంకుశం న్యూస్ అక్టోబర్ 27** మండలంలో స్థానిక ఎన్నికల్లో టిడిపి తరఫున పోటీ చేసేందుకు 10 ఎంపీటీసీ అభ్యర్థులు తమ బి-ఫారాలను పార్టీ ప్రతినిధులు మండల కన్వీనర్ పంపు కొండప్ప, క్లస్టర్ ఇంచార్జి నారాయణస్వామి బూత్ కన్వీనర్ సి. నారాయణస్వామి తదితరులు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎం రవి అసిస్టెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి బి.విజయలక్ష్మిలకు మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో అందజేశారు.

# అనంతలో బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు, ఎంపీ పురందేశ్వరి ప్రచారానికి అనూహ్య స్పందన....





**అంకుశం న్యూస్, అనంతపురం, అక్టోబర్:27** డబుల్ ఇంజన్ సర్కార్ లో జరుగుతున్న అభివృద్ధి మరింతగా కొనసాగాలంటే.మున్సిపల్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించాలని.బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి ప్రజలకు పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె అనంతపురంలో పర్యటించారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన రోడ్ షోలో ఆమె పాల్గొన్నారు. ఈరోజు షో నందు ఎమ్మెల్సీ దళవాయి రమాదేవి, మేయర్ అభ్యర్థి అజేష్ బాబు, జనసేన జిల్లా అధ్యక్షుడు టీసీ వరుణ్ సప్తగిరి సర్కిల్ నుండి విద్యుత్ నగర్ సర్కిల్ వరకు నిర్వహించిన రోడ్ షోకు ప్రజల నుండి అనూహ్య స్పందన కనిపించింది. కూటమి నాయకులు కూడా ఈ ప్రచారంలో భారీగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి మాట్లాడుతూ 2024 ఎన్నికలకు ముందు రాష్ట్రంలో కక్షపూరిత రాజకీయాలు, విధ్వంసకర పాలన సాగిందని మండి పడ్డారు. డబుల్ ఇంజన్ సర్కార్‌ను గెలిపిస్తే ఆంధ్రప్రదేశ్ అక్షర క్రమంలోనే కాదు, అభివృద్ధిలోనూ అగ్రగామిగా నిలుస్తుందని నాడు చెప్పామన్నారు. ప్రజలు ఆశీర్వదించి ఊహించని స్థాయిలో మెజార్టీ ఇచ్చారన్నారు. నేడు ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లా త్రిశక్తి నేతృత్వంలో ఆ అభివృద్ధి కళ్ళముందే జరుగుతోందని స్పష్టం చేశారు. గతంలో చంద్రబాబు నాయుడు కియా పరిశ్రమను అనంతపురానికి తీసుకొస్తే, నేడు 57 వేల కోట్ల రూపాయల మోటార్ వెహికల్ పెట్టుబడులు వస్తున్నాయన్నారు. జిల్లా నేడు విండ్, సోలార్ ఎనర్జీతో పాటు పారిశ్రామిక పరికరాల తయారీ కేంద్రంగా మారుతోందన్నారు. ఎన్డీఏ అధికారంలోకి వచ్చాక అనంతపురంలో ఉద్యాన పంటలైన అరటి తదితర ఉత్పత్తులు విదేశాలకు సైతం ఎగుమతి అయ్యాయని, కిసాన్ రైలు ద్వారా రైతులకు ఎంతో మేలు జరిగిందని వివరించారు. అమృత్ 2 స్కీమ్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, రహదారుల నిర్మాణాలకు కేంద్రం ఇస్తున్న నిధులను కూటమి ప్రభుత్వం అందిపుచ్చుకుంటోందని చెప్పారు. గత ప్రభుత్వం కేంద్రం ఇచ్చిన 145 కోట్ల మంచినీటి నిధులలో కేవలం 75 కోట్లు ఖర్చు పెట్టి మిగిలినవి దారిమళ్లించి ప్రజలను వంచించిందని ధ్వజమెత్తారు. అనంతపురం అభివృద్ధి చెందాలన్నా, రాష్ట్రంలో అగ్రగామిగా నిలబడాలన్నా బీజేపీ మేయర్ అభ్యర్థి అజేష్ బాబు ని 62 డివిజన్లలోని ఎన్డీఏ కూటమి అభ్యర్థులందరినీ గెలిపించాలని ఆమె ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మరోవైపు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ నగరంలో రెండున్నరేళ్లుగా జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలు గుర్తించాలన్నారు. గతంలో గొడ్డలి పార్టీ విధానాలతో రాష్ట్రంతో పాటు అనంతపురం వెనుకబడిందన్నారు. కేంద్రం, రాష్ట్రం, స్థానికంగా ఒకే ప్రభుత్వం ఉంటుందని.. అందుకే కూటమి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు.

## బొమ్మేపర్తి ఎంపీటీసీగా కే. మల్లేశ్వరమ్మ ఏకగ్రీవం



**రాప్తాడు అంకుశం న్యూస్ అక్టోబర్ 27** మండల పరిధిలోని బొమ్మేపర్తి ప్రాదేశిక నియోజకవర్గ సభ్యురాలి (ఎంపీటీసీ)గా తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కే. మల్లేశ్వరమ్మ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎం. రవి, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి విజయలక్ష్మి సంయుక్తంగా ప్రకటించారు. ?ఏపీ పంచాయతీ రాజ్ (ఎన్నికల నిర్వహణ) నియమాలు, 2006 లోని నియమం- 16 ప్రకారం ఈ ఏకగ్రీవ ఫలితాన్ని ఫారం-10 ద్వారా అధికారికంగా ధృవీకరిస్తూ ప్రకటన విడుదల చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ కే.మల్లీశ్వరి, భర్త శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ తనకు టిడిపి తరఫున ఎంపీటీసీగా పోటీ చేసేందుకు అవకాశం కల్పించిన ఎమ్మెల్యే పరిటాల సునీతకు మండల ఇన్చార్జి ధర్మవరపు మురళీకి కృతజ్ఞతలు తెలిపారు.

## పుట్టపర్తి మున్సిపల్ కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**అంకుశం న్యూస్,పుట్టపర్తి,అక్టోబర్:27:** స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ మంగళవారం ఆకస్మికంగా సందర్శించి, పరిశీలించారు.ఓటింగ్ కేంద్రంలో ఎన్నికల ప్రక్రియ సక్రమంగా, పారదర్శ కంగా జరుగుతుందో లేదో అని కలెక్టర్ ప్రత్యక్షంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకుంటున్న సిబ్బందికి కల్పించిన సౌకర్యాలు,భద్రతా ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించారు. ఎన్నికల నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా,ఎన్నికల నిబంధనలను కచ్చితంగా పాటించాలని అధికారులను ఆదేశించారు.ఓటింగ్ కేంద్రానికి వచ్చే ఓటర్లు,సిబ్బంది ఎటువంటి ఇబ్బందులు పడకుండా తాగునీరు,నీడ,వెలుతురు వంటి మౌలిక వసతులు కల్పించాలని సూచించారు.పోస్టల్ బ్యాలెట్ల భద్రత విషయంలో అత్యంత జాగ్రత్తగా ఉండాలని,స్ట్రాంగ్ రూమ్,బ్యాలెట్ బాక్సుల వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పుట్టపర్తి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు,ఎన్నికల రిటర్నింగ్ అధికారులు,సంబంధిత శాఖల అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు

## కూటమి విజయం కోసం ముస్లిం మైనారిటీ వర్గీయుల ప్రచారం



**అంకుశం న్యూస్ ధర్మవరం అక్టోబర్ 27** ధర్మవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ అన్న గారి ఆదేశాల మేరకు,తెలుగుదేశం పార్టీ ముస్లిం మైనార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగూర్ హుస్సేన్ గారి ఆధ్వర్యంలో 42 వ వార్డ్ రాజేంద్రనగర్ లో ఎన్నికల ప్రచారం" ధర్మవరం పట్టణంలోని రాజేంద్ర నగర్ లో 42 వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి ముత్తుకురు బీబీ గారి కి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రజలను, ఓటర్లను కలిసి మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా పరిసే సుధాకర్‌కు, 42వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా ముత్తుకురు బీబీ గారి కి తమ అమూల్యమైన ఓట్లు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేయడం జరిగింది.ఈ కార్య క్రమంలో తెలుగుదేశం పార్టీ దివ్యాంగుల శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు నాగూర్ ఉమర్(స్టాలిన్),సంగాల బాలు,కుళ్లాయప్ప,జగ్గు,పోల మోహన,తేజ,శ్రీనివాసులు, తిరుపతయ్య, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు వార్డ్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## స్థానిక ఎన్నికలపై బిక్కవోలు వైసిపి నాయకులతో చర్చించిన మాజీ ఎమ్మెల్యే సత్తి



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ అక్టోబర్ 27:** స్థానిక సంస్థల ఎన్నికలలో బిక్కవోలు గ్రామంలో కొంతమంది వైయస్ఆర్ సిపి సానుభూతిపరులు ఇండిపెండెంట్ అభ్యర్థులుగా నామినేషన్ దాఖలు చేయడంతో తలెత్తిన పరిస్థితులను అనపర్తి నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి మంగళవారం అనపర్తిలో బిక్కవోలు మండల యువజన విభాగం మాజీ అధ్యక్షులు గువ్వల సత్తిరెడ్డి తదితరులతో చర్చించారు. చర్చలు ఫలించడంతో రెబల్ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసిన పల్లి రాజశేఖర్, నరాలశెట్టి నాని, బొబ్బిలి శ్రీనివాస్, దుళ్ళ జీవన్ కుమార్, మెడిశెట్టి సతీష్ ఉపసంహరించుకున్నారు. విభేదాలకు తోవ లేకుండా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయం కోసం అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి పార్టీ నాయకులకు సూచించారు. ఈ సమావేశంలో అనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ లు జంగా వీర వెంకట సుబ్బారెడ్డి, సబ్బెళ్ళ కృష్ణారెడ్డి, యువజన విభాగం నాయకులు తొండాపు సాయిరాం, మానుకొండ రాజా, తదితరులు పాల్గొన్నారు.

## హరీష్ రెడ్డితో ఆత్మీయ పలకరింపు

**ఎన్‌పీ కుంట మండలంలో ఎగిరేది వైసీపీ జెండానే పూల శ్రీనివాస్ రెడ్డి**

**ప్రజల ఆదరణతో యువత బలంతో**

**ఎన్‌పీ కుంటలో వైసీపీ విజయమే లక్ష్యం!పూల శ్రీనివాస్ రెడ్డి**



**అంకుశం న్యూస్,ఎన్.పీ.కుంట,అక్టోబర్:27:** ఎన్‌పీ కుంట మండలానికి చెందిన హరీష్ రెడ్డిని ఆత్మీయంగా పలకరించి, వారి కుటుంబంతో పూల శ్రీనివాస రెడ్డి స్నేహపూర్వకంగా ముచ్చటించారు.ఈ సందర్భంగా వైసీపీ రాష్ట్ర కార్యదర్శి పూల శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ హరీష్ రెడ్డి యువకుడిగా ప్రజలతో మమేకమై,కష్టపడి పనిచేసే మనస్తత్వం ఉన్న వ్యక్తి.వారి కుటుంబానికి ప్రజలతో మంచి అనుబంధం ఉంది.అందుకే రాబోయే జడ్పీటీసీ ఎన్నికల్లో ఎన్‌పీ కుంట మండల ప్రజలు హరీష్ రెడ్డి కుటుంబాన్ని ఆదరిస్తారనే పూర్తి నమ్మకం ఉంది.ఎన్‌పీ కుంట మండలంలో జడ్పీటీసీ స్థానాన్ని వైసీపీ కైవసం చేసుకోవడం ఖాయం"అని వైసీపీ రాష్ట్ర కార్యదర్శి పూల శ్రీనివాసరెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో ముసల్ రెడ్డి హరీష్ రెడ్డి కన్వీనర్ రంగారెడ్డి,పుల్లారెడ్డ ఇతర ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీడీపీ ఎంపీటీసీ అభ్యర్థుల బి-ఫారాల సమర్పణ



**రాప్తాడు అంకుశం న్యూస్ అక్టోబర్ 27** మండలంలో స్థానిక ఎన్నికల్లో టిడిపి తరఫున పోటీ చేసేందుకు 10 ఎంపీటీసీ అభ్యర్థులు తమ బి-ఫారాలను పార్టీ ప్రతినిధులు మండల కన్వీనర్ పంపు కొండప్ప, క్లస్టర్ ఇంచార్జి నారాయణస్వామి బూత్ కన్వీనర్ సి. నారాయణస్వామి తదితరులు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎం రవి అసిస్టెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి బి.విజయలక్ష్మిలకు మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో అందజేశారు.

## విజయంతో తిరిగి రండి

**అనంతపురం క్యాంప్ కార్యాలయంలో బీ-ఫారాల అందజేసిన పరిటాల సునీత**





**అంకుశం న్యూస్ అనంతపురం అక్టోబర్ 27** రాప్తాడు నియోజకవర్గంలో పోటీ చేస్తున్న అభ్యర్థులందరూ విజయంతో తిరిగి రావాలని రాప్తాడు శాసన సభ్యురాలు పరిటాల సునీత సూచించారుబీ-ఫారాలు అందుకున్న వారంతా విజయంతో తిరిగి రావాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో జెడ్పిటిసి, ఎంపీటీసీ ఎన్నికల్లో తెలుగుదేశం అభ్యర్థులను అధికారికంగా బరిలోకి దించే ప్రక్రియను వేగవంతం చేశారు. మంగళవారం అనంతపురంలోని ఆమె క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని 6మండలాల ముఖ్య నాయకుల సమక్షంలో అభ్యర్థులకు పార్టీ అధికారిక బి-ఫారాలను అందజేశారు. పరిటాల కుటుంబానికి మొదటి నుంచి ఉన్న రాజకీయ సెంటిమెంట్‌ను పాటిస్తూ.. కనగానపల్లి మండలం ముత్తవకుంట్ల ఎంపీటీసీ అభ్యర్థి బి-ఫారాన్ని గ్రామ నాయకులకు అందజేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సాధారణంగా ప్రతి ఎన్నికల ప్రచారాన్ని ముత్తవకుంట్ల గ్రామం నుంచే ప్రారంభించడం పరిటాల కుటుంబానికి ఆనవాయితీగా వస్తోందని, అదే సెంటిమెంట్‌తో ఇవాళ బి-ఫారాల పంపిణీని కూడా అక్కడి నుంచే మొదలుపెట్టామని ఈ సందర్భంగా నాయకులు గుర్తుచేశారు. ఎన్నికల్లో కూటమి విజయావకాశాలను దెబ్బతీయకుండా ఉండేందుకు ఎమ్మెల్యే సునీత వ్యూహాత్మకంగా వ్యవహరించారు. ఒకే ఎంపీటీసీ స్థానానికి పార్టీ తరఫున ఇద్దరు లేదా ముగ్గురు అభ్యర్థులు పోటీలో ఉన్న చోట, వారితో ప్రత్యేకంగా మాట్లాడారు. పార్టీ క్రమశిక్షణ, భవిష్యత్తు అవకాశాలను వివరించారు. మిగిలిన వారితో నామినేషన్లు విత్‌డ్రా చేయించేలా స్థానిక ముఖ్య నాయకులకు దిశా నిర్దేశం చేశారు. అందరూ కలిసికట్టుగా పార్టీ అభ్యర్థుల గెలుపు కోసమే పనిచేయాలని సూచించారు. క్యాంప్ కార్యాలయంలో బి-ఫారాలు తీసుకున్న అభ్యర్థులు, వాటిని సక్రమంగా, గడువులోగా సంబంధిత ఎన్నికల అధికారులకు అందజేశారా లేదా అనే విషయాలపై స్వయంగా పర్యవేక్షించారు. సాంకేతిక లోపాలు రాకుండా చూసుకోవాలని, నామినేషన్ల ప్రక్రియ సజావుగా ముగిసేలా ప్రతి మండలం నుంచి ముఖ్య నాయకులు బాధ్యత తీసుకోవాలని ఆమె ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాప్తాడు నియోజకవర్గ పరిధిలోని 6మండలాల అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జిలు, ముఖ్య నాయకులు, జెడ్పిటిసి, ఎంపీటీసీ అభ్యర్థులు పాల్గొన్నారు.

## సత్యసాయి జిల్లా పుట్టపర్తిలో జోరందుకున్న వైసీపీ ఎన్నికల ప్రచారం.

**వైసీపీ అభ్యర్థుల తరపున క్యాంపెయిన్ నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి.**





**అంకుశం న్యూస్,పుట్టపర్తి,అక్టోబర్:27** : శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తిలో వైసిపి అభ్యర్థులు ప్రచారంలో దూసుకుపోతున్నారు.ప్రశాంతి గ్రామ్ 26 27వ వార్డులో మాజీ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు.సందర్భంగా కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఆయన అభ్యర్థులకు ఓటు వేసి ఈ దుర్మార్గపు ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలన్నా రు. పుట్టపర్తి కేంద్రంగా జిల్లాను తీసుకువస్తే కూటమి ప్రభుత్వం ప్రభుత్వ కార్యాలయం శాశ్వత భవనాలను నిర్మించకుండా కాలయాపన చేస్తుందన్నారు. మున్సిపాలిటీలోని ప్రజలు మౌలిక వసతుల కొరతతో ఇబ్బంది పడుతున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. నిరుద్యోగ యువతీ యువకులకు అధికారంలోకి వస్తే 3000 రూపాయలు ఇస్తామని చెప్పిన పెద్దలు రెండున్నర ఏళ్ళు గడుస్తున్న ఎందుకు ఇచ్చిన మాట నిలబెట్టుకోలేకపోతున్నారని మండిపడ్డారు.వైసిపి వైసిపి తరపున కౌన్సిలర్ గా పోటీ చేసిన సాయి లీల మాట్లాడుతూ ఓటమి భయంతో కూటమి ప్రభుత్వం వైసీపీకి ఓటేస్తే పింఛన్లు తొలగిస్తామని బెదిరింపులకు దిగుతోందని,పొరపాటున పింఛన్లను తొలగిస్తే కోర్టుకెళ్ళిన ప్రజలకు న్యాయం చేస్తామన్నారు.వైసీపీ పాలనలోనే పుట్టపర్తి జిల్లా కేంద్రంగా మారిందని పుట్టపర్తి అభివృద్ధి వైసిపి తోనే సాధ్యమన్నారు.ఫ్యాను గుర్తుకు ఓటు వేసి వైసిపి అభ్యర్థులను గెలిపించి అపద్ధపు హామీలతో గద్దెనెక్కిన కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.

## 5 ఎంపీటీసీలు ఏకగ్రీవం

**బుక్కరాయసముద్రం అంకుశం న్యూస్ అక్టోబర్ 26** మండలంలో 19 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి. ఐదు ఎంపీటీసీ స్థానాలు ఏకగ్రీవం అయ్యాయి. 14 ఎంపీటీసీ స్థానాల్లో 39 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. మంగళవారం ఉదయం 36 మంది నామినేషన్లు విత్డ్రా చేసుకున్నారు. బుక్కరాయసముద్రం-3, బుక్కరాయసముద్రం ఐదు-5, సిద్ధరాంపురం, చెన్నంపల్లి ఎంపీటీసీ స్థానాలు తెదేపాకు ఏకగ్రీవం. గోవిందం పల్లి సిపిఐ కు ఏకగ్రీవం అయినట్లు ఎన్నికల అధికారి శ్రీదేవి ఎంపీడీవో సల్మాన్ రాజు తెలిపారు.

## మనమరాలి గెలుపుకోసం 96 ఏళ్ల తాత వైసిపి తరుఫున ఎన్నికల ప్రచారం

**కాకినాడ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ అక్టోబర్ 27:** స్థానిక సంస్థలకు జరగనున్న ఎన్నికల నేపథ్యంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున పెదపూడి-1 ఎంపీటీసీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కొంగర విజయలక్ష్మి గారి విజయాన్ని ఆకాంక్షిస్తూ 96 సంవత్సరాల వయస్సు ఉన్న ఆమె తాత కొంగర అబ్బు గారు కూడా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. వయోభారాన్ని సైతం లెక్కచేయకుండా తన మనుమరాలిని ఎలాగైనా గెలిపించుకోవాలనే బలమైన ఆశయంతో ఆయన ఇంటింటికీ తిరిగి ప్రజలను నేరుగా కలుసుకున్నారు. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ, ఫ్యాను గుర్తుపై ఓటు వేసి విజయలక్ష్మి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ఓటర్లను స్వయంగా అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.